నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం 10 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 10, 2023 | VIKARABAD | పేజీలు : 12 PAGES


**'రేవంత్.. నువ్వు పైసలతో ప్రజలను కొనలేవ్..** సీఎం కేసీఆర్ పేదలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారు.. ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారు' అని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా కొడంగల్ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 55 ఏండ్లలో చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఐదేండ్లలో చేసి చూపించారన్నారు. నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే ప్రమోషన్ ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీనిచ్చారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటుతో అడ్డంగా దొరికిపోయి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కొడంగల్ పరువు తీశాడన్నారు. కాంగ్రెస్ టికెట్లను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడని, ఆ డబ్బుతోనే నేడు కొడంగల్‌లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కొనడానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పైసలు పంచితే తీసుకొని ఓటు మాత్రం బీఆర్ఎస్‌కే వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలన్నారు. రెండేండ్లలో కొడంగల్‌కు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరందిస్తామన్నారు. కొడంగల్‌లో వంద ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్‌తోపాటు మద్దూరును మున్సిపాలిటీగా చేస్తామని హామీనిచ్చారు. -కొడంగల్, నవంబర్ 9

# పైసలతో ప్రజలను కొనలేవ్

## రేవంత్‌రెడ్డిని హెచ్చరించిన మంత్రి కేటీఆర్

సెంటర్ స్ప్రెడ్‌లో..

- రెండేండ్లలో పాలమూరుతో సాగు నీరందిస్తాం..
- కొడంగల్‌లో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్
- నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్.. మద్దూర్‌ను మున్సిపాలిటీగా చేస్తాం..
- కొడంగల్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్
- పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి

55ఏండ్లలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని.. ఐదేండ్లలో నరేందర్‌రెడ్డి చేసి చూపించారు..

మళ్లీ గెలిపిస్తే.. ప్రమోషన్

కాంగ్రెస్ పైసలిస్తే తీసుకోండి.. కారుగుర్తుకు ఓటేయ్యండి




కొడంగల్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



హాజరైన జనం



తాండూరు: చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

# గులాబీ జాతర

## అట్టహాసంగా బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

జిల్లాలో పలువురు బీఆర్ఎస్ అభ్యర్థులు గురువారం అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మంత్రి మహేందర్‌రెడ్డితో, తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి పండుగ వాతావరణంలో నామినేషన్లు వేశారు. అంతకుముందు కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నరేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు చేయగా.. రోహిత్‌రెడ్డి ఇంట్లోనే ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ల సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలు, ర్యాలీలతో రోడ్లన్నీ గులాబీమయంగా మారాయి. నామినేషన్ల దాఖలుకు శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వచ్చే అవకాశమున్నది. -తాండూరు/కొడంగల్, నవంబర్ 9

- మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి నామినేషన్ వేసిన కొడంగల్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి
- తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి దాఖలు
- ప్రత్యేక పూజలు చేసి రిటర్నింగ్ కార్యాలయాలకు పయనం
- వేలాది మంది అభిమానులు, కార్యకర్తలతో భారీ ర్యాలీలు
- గులాబీమయమైన రహదారులు

లోపలి పేజీల్లో..